క్లుప్తంగా

వైఎస్సార్ సీపీ పాలనలోనే గిరిజనులకు గుర్తింపు



మంత్రి సీదిరి అప్పలరాజుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్న గిరిజన నాయకులు

మందస: వైఎస్సార్ సీపీ పాలనలోనే గిరిజనులకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందని జెడ్పీటీసీ సవర చంద్రమ్మ, ఎస్టీ కమిటీ జిల్లా ఉపాధ్యక్షుడు సవర డొంబురు, కార్యదర్శులుగా సవర రాము, సవర కామేసు, జాయింట్ కార్యదర్శిగా సవర నందు అన్నారు. మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజును గురువారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. సీఎం జగన్, మంత్రి అప్పలరాజు కృషితో ఈ పదవులు వచ్చాయన్నారు. గిరిజనులంతా కలిసికట్టుగా మళ్లీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి పని చేస్తాయన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకుడు సవర ఢిల్లేశ్వరరావు, ఆదివాసీ వికాస పరిషత్ ఉపాధ్యక్షుడు సవర సీతారాం, మాజీ సర్పంచ్ మోహనరావు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సైన్స్ ఎగ్జిబిషన్



రైలు ప్రాజెక్టు వివరాలు తెలియజేస్తున్న విద్యార్థి కె.సాత్విక్

కంచిలి: పాఠశాల స్థాయిలో విద్యార్థులతో చేయించిన ప్రదర్శనలు వారిలో ఆలోచనాశక్తిని పెంపొందిస్తాయని ఎంపీడీఓ ఎం.ఈశ్వరరావు అన్నారు. కంచిలి జేఎంజే పాఠశాలలో రెండు రోజులుగా జరుగుతున్న సైన్స్ ఎగ్జిబిషన్‌ను ఎంపీడీఓ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టుల సారాంశాన్ని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంఈఓ ఎస్.శివరాంప్రసాద్, ఈఓపీఆర్‌డీ ఎన్ని రాంబాబు, పాఠశాల కరస్పాండెంట్ ఫాతిమా మేరీ, హెచ్‌ఎం షారీ, సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ స్విమ్మింగ్ పోటీలకు గోవింద్ బెహరా



గోవింద్ బెహరాను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ శంకర్‌ప్రసాద్, సిబ్బంది

ఇచ్ఛాపురం: ఢిల్లీలో ఈ నెల 31 నుంచి జరగనున్న 67వ స్కూల్‌గేమ్స్‌ఫెడరేషన్ (ఎస్జీఎఫ్) జాతీయ స్థాయి పోటీలకు ఇచ్ఛాపురం ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల విద్యార్థి గోవింద్ బెహరా ఎంపికయ్యాడని ప్రిన్సిపాల్ శంకర్‌ప్రసాద్ తెలిపారు. ఈ నెల 11, 12 తేదీల్లో తిరుపతిలో జరిగిన అండర్-19 రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభకనబర్చడంతో జాతీయ స్థాయికి ఎంపికైనట్లు స్విమ్మింగ్ కోచ్ బి.రామారావు చెప్పారు. విద్యార్థిని గురువారం అభినందించారు.

పేద క్రీడాకారిణికి సాయం



యామినికి రూ.25 వేల చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

టెక్కలి: టెక్కలి బాలికోన్నత పాఠశాల క్రీడాకారిణి కానూరు యామినికి ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ తన వంతు సాయంగా రూ.25 వేల చెక్కును గురువారం అందజేశారు. ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ పోటీల్లో అథ్లెటిక్ విభాగంలో 4 వేల మీటర్ల పరుగులో రజత పతకం, 3 వేల మీటర్ల పరుగులో కాంస్య పతకం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన సంగతి తెలిసిందే. కార్యక్రమంలో పార్టీ సమన్వయకర్త దువ్వాడ వాణి, ఎంపీపీ ఎ.సరోజనమ్మ, మేజర్ పంచాయతీ సర్పంచ్ జి.సుజాత, ఎంపీటీసీ వి.శ్రీధర్‌రెడ్డి, ఎంఈఓలు తులసీరెడ్డి, చిన్నారావు, హెచ్‌ఎం శోభారాణి, పీడీలు ఆదిశేషు, సూర్యకాంతం తదితరులు పాల్గొన్నారు.

మానవతా విలువలపై శిక్షణ



శిక్షణా తరగతులు ప్రారంభిస్తున్న కళాశాల యాజమాన్యం

టెక్కలి: మానవతా విలువలపై టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం నుంచి అధ్యాపకులకు శిక్షణ తరగతులు ప్రారంభించారు. ప్రొఫెసర్ డాక్టర్ పాటిల్ యశ్వంత్ శివ్‌గౌడ్ (మహారాష్ట్ర), డాక్టర్ కె.ఎస్.మహేశ్వరమ్మ(అనంతపురం), డాక్టర్ జి.శ్రీనివాస్ గుప్తా(హైదరాబాద్) తదితరులు ముఖ్య వక్తలుగా హాజరయ్యారు. మానవతా విలువలు, వ్యక్తిత్వ వికాసం, సమాజం, దేశం తదితర అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు కళాశాల డైరెక్టర్ వి.వి.నాగేశ్వరరావు చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, బీఎస్అండ్ హెచ్‌ఓడీ ఆర్.శాంతికుమార్, జి.వాసంతి, వి.గోపాలకృష్ణ, ఎన్.సాయిబాబు పాల్గొన్నారు.



కాశీబుగ్గ: మంత్రి అప్పలరాజు సమక్షంలో చీరలు పంపిణీ చేస్తున్న చైర్మన్ గిరిబాబు, నాయకులు



టెక్కలి: టెక్కలిలో కేక్ కట్‌చేస్తున్న సమన్వయకర్త దువ్వాడ వాణి, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, మాజీ కేంద్రమంత్రి కిల్లి కృపారాణి, ఎంపీపీ ఎ.సరోజనమ్మ, సర్పంచ్ సుజాత

జనం గుండెల్లో జగన్



సోంపేట: కేక్ కట్ చేస్తున్న జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పిరియా విజయ, నాయకులు

సంక్షేమ పథకాల సారధిగా, అభివృద్ధి ప్రదాతగా సీఎం జగన్మోహన్‌రెడ్డి జనం గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని వక్తలు పేర్కొన్నారు. ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల వ్యాప్తంగా గురువారం సీఎం పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ శ్రేణులు, ప్రజాప్రతినిధుల నేతృత్వంలో రక్తదాన శిబిరాలు, పండ్లు పంపిణీ, కేక్ కటింగ్ వంటి కార్యక్రమాలు చేపట్టారు.

– సాక్షి నెట్‌వర్క్



ఇచ్ఛాపురం: మెగా రక్తదాన శిబిరంలో పిరియా సాయిరాజ్, ఎమ్మెల్సీ రామారావు



నందిగాం: మదనాపురం కేజీబీవీలో విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న పేరాడ తిలక్



ఇచ్ఛాపురం రూరల్: లొద్దపుట్టిలో మహిళలకు చీరలు అందజేస్తున్న సమన్వయకర్త సాయిరాజ్, ఎమ్మెల్సీ రామారావు, నాయకులు



నందిగాం: మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన పేరాడ తిలక్



మందస: మందసలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



కవిటి: కవిటిలో సీఎం జగన్ బర్త్‌డే వేడుకల్లో కేక్ కట్‌చేస్తున్న మండల కన్వీనర్ కడియాల ప్రకాష్



కాశీబుగ్గ: బాలసదనంలో అనాథలతో కేక్ కట్ చేస్తున్న కో-ఆప్షన్ సభ్యుడు బమ్మిడి సంతోష్‌కుమార్



కోటబొమ్మాళి: మండల పరిషత్ కార్యాలయం వద్ద కేక్ కట్ చేస్తున్న కేంద్ర మాజీమంత్రి కిల్లి కృపారాణి, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరమణారావు, నాయకులు



కంచిలి: కంచిలిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, నాయకులు



టెక్కలి: షిర్డిసాయి ఆలయంలో పూజలు చేస్తున్న కిల్లి కృపారాణి, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు మంజు, పీఏసీఎస్ చైర్‌పర్సన్ సత్యం



పలాస: బ్రాహ్మణతర్లాలో సీఎం జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



వజ్రపుకొత్తూరు: బెండిలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నేత వెంకటరావు దొర



కోటబొమ్మాళి: తహశీల్దార్ కార్యాలయం వద్ద కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నూక సత్యరాజ్



వజ్రపుకొత్తూరు రూరల్: నగరంపల్లిలో కేక్ కట్ చేస్తున్న పీఏసీఎస్ అధ్యక్షుడు డి.మధుకేశ్వర రావు, బి.మోహన్‌రావు



వజ్రపుకొత్తూరు: అమలపాడులో కేక్ కట్ చేస్తున్న సర్పంచ్ దున్న రత్నం బాలరాజు, నేతలు



కాశీబుగ్గ: 10వ వార్డు శివాలయంలో పూజలు చేస్తున్న కౌన్సిలర్ గీత, మహిళలు



ఇచ్ఛాపురం: స్వేచ్ఛావతి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్న సమన్వయకర్త పిరియా సాయి రాజ్, ఎమ్మెల్సీ నర్తు రామారావు



సంతబొమ్మాళి: హెచ్‌ఎన్‌పేటలో కేక్ కట్ చేస్తున్న మాజీ కేంద్రమంత్రి కిల్లి కృపారాణి, జెడ్పీటీసీ వసంతరెడ్డి



కవిటి: కొత్తపుట్టుగలో ఎమ్మెల్సీ నర్తు రామారావుకు జగన్ బర్త్‌డేకేక్‌తినిపిస్తున్న మాజీ ఎంపీపీ నర్తు చామంతి



కంచిలి: కేక్ కట్‌చేస్తున్న నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్, నాయకులు



ఇచ్ఛాపురం: పారిశుద్ధ్య కార్మికులకు వస్త్రాలు అందజేస్తున్న నాయకులు

సాంకేతిక విద్యా విప్లవానికి శ్రీకారం



కాశీబుగ్గ: 8వ తరగతి విద్యార్థికి ట్యాబ్ అందజేస్తున్న మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు



టెక్కలి: ట్యాబ్‌లు అందజేస్తున్న ఎమ్మెల్సీ శ్రీనివాస్, సమన్వయకర్త వాణి, ఎంపీపీ సరోజనమ్మ, సర్పంచ్ సుజాత



కంచిలి: విద్యార్థినికి ట్యాబ్ అందజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ

కాశీబుగ్గ: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 8వ తరగతులకు ట్యాబ్‌లు అందజేయడం ద్వారా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విద్యా వ్యవస్థలో సాంకేతిక విప్లవం తీసుకొచ్చారని మంత్రి సీదిరి అప్పలరాజు అన్నారు. కాశీబుగ్గ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు, అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు: బెండి ఉన్నత పాఠశాలలో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సీనియర్ నాయకులు హనుమంతు వెంకటరావు దొర ఆధ్వర్యంలో ట్యాబ్‌లు అందజేశారు. కార్యక్రమంలో హనుమంతు రంగారావు దొర, వైఎస్సార్‌సీపీ మండ ప్రధాన కార్యదర్శి తమ్మినేని శాంతారావు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

కంచిలి: కంచిలి జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో హెచ్‌ఎం సీతారాంనాయుడు ఆధ్వర్యంలో విద్యార్థులకు జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ ట్యాబ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి, నేతలు వజ్జ మృత్యుంజయరావు, లడ్డుకేశవపాత్రో, ఎంఈఓలు ఎస్.శివరాంప్రసాద్, కె.చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: పురుషోత్తపురం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ కె.అప్పారావు, వార్డు కౌన్సిలర్లు ప్రేమ్‌కుమార్, చాట్ల పుష్ప, బచ్చు జగన్, నీలావు లక్ష్మి, పట్టణ పార్టీ అధ్యక్షుడు ప్రకాశపట్నాయక్, హెచ్‌ఎం లత పాల్గొన్నారు.

కవిటి: కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్, ఎమ్మెల్సీ నర్తు రామారావు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నరేష్‌కుమార్ అగర్వాలా, కడియాల ప్రకాష్, నరేంద్రయాదవ్, పూడి లక్ష్మణరావు, పి.సీలాచలం, పి.శేఖర్, దేవరాజ్‌సాహూ, బాబూరావు, నీలయ్య, దుద్ది ధర్మారావు పాల్గొన్నారు.



కోటబొమ్మాళి: ట్యాబ్‌లు అందుకున్న విద్యార్థులతో ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు

సోంపేట: సోంపేట ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ ట్యాబ్‌లు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బెందాళం వెంకటరమణ, ఎంఈఓలు జొరాడు, కృష్ణంరాజు, ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, సోంపేట, కంచిలి జెడ్పీటీసీలు తడక యశోద, ఇప్పిలి లోలాక్షి, ఏఎంసీ చైర్మన్ బతకలమోహనరావు, పార్టీ అధ్యక్షుడు శిలగాన భాస్కరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు రౌతు విశ్వనాథం, బీసీ సెల్ యువజన విభాగ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నర్తు శివాజీ, సర్పంచ్‌లు నగిరి ప్రభావతి, తడక జోగారావు, బట్టి మాధవరావు, పార్టీనాయకులు ఇప్పిలి కృష్ణారావు, మల్లా వెంకటరమణ, కొంచాడ నెహ్రూ పాల్గొన్నారు.

టెక్కలి: టెక్కలి బాలికోన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి ట్యాబ్‌లు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎ.సరోజనమ్మ, సర్పంచ్ జి.సుజాత, ఎంపీటీసీ వి.శ్రీధర్‌రెడ్డి, ఎంఈఓ లు తులసీరెడ్డి, చిన్నారావు, ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, ఉపాధ్యాయులు ఆనందరావు, ధనుంజయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: స్థానిక ఉన్నతపాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు జెడ్పీటీసీ దుబ్బ వెంకటరమణారావు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితుడు రోణంకి మల్లయ్య, ఎంపీడీఓ కె.ఫణీంద్రకుమార్, ఎంఈఓ-1,2లు ఎస్.అప్పలరాజు, ఎల్.వి.ప్రతాప్, హెచ్‌ఎం డి.గోవిందరావు, డ్రాయింగ్ టీచర్ జి.పాపారావు పాల్గొన్నారు.



ఇచ్ఛాపురం: ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి



కవిటి: కవిటిలో ట్యాబ్‌లు పంపిణీచేస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు, సమన్వయకర్త సాయిరాజ్



సోంపేట: విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేస్తున్న సర్పంచ్ నగిరి ప్రభావతి

ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా సవర త్రినాథ్

సోంపేట: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా సవర త్రినాథ్‌ను నియమించినట్లు మండల పార్టీ అధ్యక్షుడు శిలగాన భాస్కరావు గురువారం తెలిపారు. ఈ మేరకు పార్టీ కార్యాలయం ఉత్తర్వులు వెలువరించిందని చెప్పారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కాశీబుగ్గ: పలాస మండలం బ్రాహ్మణతర్లా సబ్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ జి.ప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు. బ్రాహ్మణతర్లా, టెక్కలిపట్నం, అనంతగిరి, అమలకుడియా, వీరభద్రాపురం, పూర్ణబద్ర, కైజోల, పెదంచల, చినంచల, బంటు కొత్తూరు, గంగువాడ గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

ఎన్ఆర్ఐ సేవల్లో యూనియన్ బ్యాంకు

ఇచ్ఛాపురం రూరల్: ప్రవాసాంధ్రుల అభ్యున్నతికి, వారికి అవసరమైన రుణాలు అందించేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిద్ధంగా ఉందని శ్రీకాకుళం రీజనల్ అధికారి వెంకట్ తిలక్ అన్నారు. గురువారం ఇచ్ఛాపురం ఎంపీడీఓ కార్యాలయంలో ప్రవాసాంధ్రులు (ఎన్ఆర్ఐ)తో నిర్వహించిన సమావేశంలో రుణాలు, పథకాలపై చర్చించారు. సమావేశంలో ఇచ్ఛాపురం, రాజపురం యూనియన్ బ్యాంక్ మేనేజర్లు శుభాన్స్ శేఖర్ బెహరా, ఎల్.టి. మిశ్రా, ఫీల్డ్ ఆఫీసర్ ఎం.మహాంత్, బిజినెస్ రిలేషన్‌షిప్ మేనేజర్ తండేల వైకుంఠరావు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ కార్యాలయం ప్రారంభం

సోంపేట: సోంపేట పట్టణంలో జెడ్పీటీసీ తడక యశోద ఆధ్వర్యంలో నూతన పార్టీ కార్యాలయాన్ని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. జెడ్పీటీసీ యశోద మాట్లాడుతూ మండల నాయకులు, కార్యకర్తల సౌకర్యం కోసం కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, కంచిలి జెడ్పీటీసీ ఇప్పిలి లోలాక్షి, మండల పార్టీ అధ్యక్షుడు శిలగాన భాస్కరరావు, పార్టీ నాయకులు తడక జోగారావు, ఇప్పిలి కృష్ణారావు, నగిరి ప్రభావతి, నర్తు శివాజీ, శిలగాన భాస్కరరావు, రౌతు విశ్వనాథం, బతకల మోహనరావు పాల్గొన్నారు.



సోంపేటలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ